

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.


తెలంగాణ ప్రభుత్వం
మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ - చైల్డ్ లైన్ ఫౌండేషన్

బడిలోగానీ, బడి బయటగానీ వేధింపులకు గురవుతున్నా

ఆపదలో, కష్టాలలో ఉన్న పిల్లలను రక్షించడానికి

CHILD LINE 1098 NIGHT & DAY
24 HOUR NATIONAL HELPLINE

పిల్లలతో పనిచేయిస్తున్నా, వారిని బడికి పంపకుండా వేరే కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నా

కుటుంబ సభ్యులు గానీ, బంధువులు గానీ ఇబ్బందికరంగా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నా

1098 (పది-తొమ్మిది-ఎనిమిది) ఉచిత టెలిఫోన్ సేవా సౌకర్యానికి ఫోన్ చేయండి

IN ANY EMERGENCY
DIAL
100
TELANGANA POLICE
www.tspolice.gov.in
@ Telangana State Police


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ



Free

# తేనెపలుకులు - 2

# తెలుగు వాచకం

## రెండో తరగతి

(ఇతర మాధ్యమాలవారి కోసం)


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ



SCERT TELANGANA

పిల్లలూ!

కింది బొమ్మలు చూడండి. పాఠంలో అవి ఉన్నచోట సూచించిన విధంగా చేయండి.



వినండి – మాట్లాడండి



చదువండి



రాయండి



సృజనాత్మకత

## బొమ్మలు చూసి కథ చెప్పండి.







SCERT TELANGANA

# తేనెపలుకులు - 2

## తెలుగు వాచకం (ఇతర మాధ్యమాలవారి కోసం)

## రెండో తరగతి

### సంపాదకమండలి

**డా॥ నందిని సిధారెడ్డి,** అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్.

**ఆచార్య ఎస్.వి.సత్యనారాయణ,** ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య,** ప్రధానాచార్యులు, ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యాకళాశాల, వరంగల్.

### సమన్వయం, విషయనిపుణులు

**తహసీన్ సుల్తానా,**
ప్రొఫెసర్,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**సువర్ణ వినాయక్,**
ప్రధానోపాధ్యాయుడు, తెలుగు పాఠ్యపుస్తకాల కో-ఆర్డినేటర్,
ప్రా.పా., కన్నాల, మంథని (మం),
పెద్దపల్లి జిల్లా.

**చిత్రాలు : బాబు దుండ్రపెల్లి,** చిత్రకారుడు, చీర్లవంచ, రాజన్న సిరిసిల్ల జిల్లా.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**టి. విజయకుమార్,** ఐ.ఎ.ఎస్.,
సంచాలకులు,
పాఠశాల విద్యాశాఖ,
తెలంగాణ, హైదరాబాద్.

**బి. శేషుకుమారి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**ఎస్. వేంకటేశ్వర శర్మ**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2019*
*New Impression 2020, 2021*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA

# ముందుమాట

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల దైనందిన వ్యవహారాలకు తెలుగు భాషోపయోగం తప్పనిసరి. తెలంగాణలో నివసిస్తున్నవారందరూ తెలుగు భాషనేర్చి పట్టు సాధించాలి. తెలంగాణలో తెలుగు మాతృభాషగా కలిగినవారితోపాటు ఉర్దూ, కన్నడం, మరాఠి, బెంగాలీ, తమిళంతో పాటు గిరిజన భాషలు మాతృభాషగాగల వారు నివసిస్తున్నారు. వీరందరూ తెలుగును నేర్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెలుగును తప్పనిసరి బోధనాంశంగా నేర్పాలని 2018 మార్చిలో చట్టాన్ని చేసింది. 2018-19 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును విధిగా బోధించడం కోసం ఇతర మాధ్యమాలకు చెందిన, ఇతర మాతృభాషల విద్యార్థులను దృష్టిలోపెట్టుకొని సరళమైన తెలుగువాచకాలను ప్రభుత్వం పక్షాన రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ తెలుగు వాచకాలను రూపొందిస్తున్నది. 2018-19 విద్యా సంవత్సరం కోసం 'తేనెపలుకులు-1' అనే పేరుతో ఒకటో తరగతికి, 'తేనెపలుకులు-2' అనే పేరుతో 2019-20 విద్యా సంవత్సరం నుండి రెండో తరగతికి బోధించడానికి తెలుగువాచకాన్ని రూపొందించింది.

ప్రాథమిక స్థాయిలో పిల్లలు వారి వారి మాతృభాషా సామర్థ్యాలతో పాఠశాలల్లోకి ప్రవేశిస్తున్నారు. వీరికి మొదట తెలుగు భాషను పరిచయం చేయాలి, అనగా భాషను విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం నేర్పాల్సి ఉంటుంది. ఆ తదుపరి చదువడం, రాయడం నేర్పాల్సి ఉంటుంది. ఈ వాచకంలో నాలుగు విభాగాలున్నాయి. మొదటి విభాగంలో పిల్లలు విని ఆనందించడానికి, పాడుకోడానికి 'దేశభక్తి', 'చల్‌చల్ గుర్రం', 'ఎందుకురా?', 'ఏది మేలు?' మొదలగు అభినయ గేయాలున్నాయి. రెండో విభాగంలో పిల్లలు మాట్లాడడానికి వీలుగా దైనందిన జీవితానికి చెందిన 'పల్లె', 'సంత', 'ఇల్లు', 'ఆటస్థలాల'కు చెందిన సన్నివేశ చిత్రాలున్నాయి. మూడో విభాగంలో వర్ణమాల, సరళపదాల పునరభ్యాసానికి పునశ్చరణ పాఠాలున్నాయి. వీటితోపాటు గుణింతపు గుర్తులు గుణింత పదాలను పరిచయం చేశారు. నాలుగో విభాగంలో పిల్లలు గుణింత పదాలు, వాక్యాలను అర్థవంతంగా చదువడం, రాయడం నేర్చుకోవడానికి సన్నివేశ చిత్రాలతోకూడిన అభినయ గేయాలున్నాయి. ప్రతి పాఠంలో భాషా సామర్థ్యాలను, ఆశిస్తున్న అభ్యసన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని అభ్యాసాలున్నాయి. ఇది వాచకంగా, అభ్యాస పుస్తకంగా కూడా ఉపయోగపడుతుంది.

రెండో తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా ఈ వాచకం మొదట ఉంది. ఇది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మార్గదర్శిగా ఉంటుంది. ఉపాధ్యాయులు ఈ వాచకాన్ని అర్థవంతంగా, సమర్థంగా ఉపయోగించడానికి వీలుగా 'ఉపాధ్యాయులకు సూచనలు' ఉన్నాయి. రెండో తరగతిలో తెలుగునేర్చుకునే పిల్లలు సంవత్సరాంతానికి తెలుగును విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం, సరళపదాలు, గుణింత పదాలు, సరళమైన వాక్యాలను చదువడం, రాయడం వంటివి చేయగలగాలి. వీటిని సాధించడానికి ప్రతి పాఠంలోను వినడం, మాట్లాడడం, చదువడం, రాయడం, సృజనాత్మకత అనే పేర్లతో అభ్యాసాలు ఉన్నాయి.

మాతృభాషను బోధించుటకన్నా పిల్లలకు ద్వితీయభాష నేర్పడంలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువ. కాబట్టి తప్పనిసరిగా పిల్లలచేత విరివిగా మాట్లాడిస్తూ, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి వీలైనంతమేరకు వాళ్ల మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేట్లు, స్వేచ్ఛగా మాట్లాడే భాషావాతావరణాన్ని కల్పించాలి. అందుబాటులోని బాలసాహిత్యాన్ని పిల్లలచేత చదివించాలి.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులకు ధన్యవాదాలు. దీని రూపకల్పనలో విషయనిపుణులుగా సేవలందించిన భాషావిభాగ సభ్యులకు, పాల్గొన్న ఉపాధ్యాయులు, చిత్రకారులు, డి.టి.పి., లేఔట్ చేసిన వారికి అభినందనలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్ అభ్యసనానికి అవసరమైన పాటవాన్ని, సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 24-01-2019 — సంచాలకులు

స్థలం : హైదరాబాద్. — రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

SCERT TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- ఈ వాచకాన్ని బోధించడానికి ముందు “ఉపాధ్యాయులకు సూచనలు” ఆధారంగా సాధించాల్సిన సామర్థ్యాలను, అభ్యసన ఫలితాలను చదివి అర్థం చేసుకోవాలి. పాఠాలను పరిశీలించి ప్రణాళిక రూపొందించుకొని బోధన ప్రారంభించాలి.
- ఈ పాఠ్యపుస్తకంలో నాలుగు విభాగాలున్నవి. మొదటి విభాగంలో పిల్లలకు తెలుగు భాషను పరిచయం చేయడానికి వీలుగా ‘పాడుదాం’ పేరుతో అభినయ గేయాలున్నాయి. వీటిని పిల్లలతో పాడించాలి, అభినయం చేయించాలి. వాటిలో ఇచ్చిన ప్రశ్నల ఆధారంగా మాట్లాడించాలి. ఈ విభాగానికి 10 పీరియళ్ళు అవసరమౌతాయి. జూన్ మాసంలో వీటిని బోధించాలి.
- రెండో విభాగంలో పిల్లలతో మాట్లాడించడం కోసం ‘మాట్లాడుదాం’ అనే పేరుతో ఆరు సన్నివేశ చిత్రాలు ఉన్నాయి. ఒక్కొక్క సన్నివేశ చిత్రంలో ఇచ్చిన ప్రశ్నల ఆధారంగా పిల్లలతో విరివిగా మాట్లాడించాలి. వీటిని బోధించడానికి 10 పీరియళ్ళు అవసరమౌతాయి. జూన్ మాసంలో వీటిని బోధించాలి. ఇవి పూర్తయ్యేసరికి పిల్లలు కుటుంబంలోని వారి గురించి, సంత, పల్లె, ఆడుకునే ఆటలు మొదలగువాటి గురించి చెప్పగలగాలి.
- మూడో విభాగం పిల్లలకు ఒకటవ తరగతిలో నేర్చుకున్న సరళపదాల పునశ్చరణకు, గుణింతాలను పరిచయం చేయడానికి ఉద్దేశించినది. ఇందుకోసం ‘చదువండి-రాయండి’ పేరుతో వర్ణమాల, సరళపదాలు, గుణింతాల పరిచయం పాఠాలున్నాయి. వీటిని బోధించడానికి 20 పీరియళ్ళు అవసరమౌతాయి. జూలై మాసంలో వీటిని బోధించాలి. ఇందుకోసం తప్పనిసరిగా వర్ణమాల, అక్షరాలు, పదాల కార్డులను, పదజాల పట్టికలను రూపొందించుకొని పిల్లలకు భాషాక్రీడలు, కృత్యాల ద్వారా అభ్యాసం కల్పించాలి. ఇది పూర్తయ్యేసరికి పిల్లలు వర్ణమాలలోని అక్షరాలను, సరళ పదాలను చదువగలగాలి. గుణింతపు గుర్తులను గుర్తించగలగాలి, రాయగలగాలి. ఆ తరువాతనే నాల్గో విభాగాన్ని బోధించాలి.
- నాల్గో విభాగం గుణింత పదాలు, గుణింత పదాలతో కూడిన వాక్యాలను పిల్లలు చదువడం, రాయడం నేర్చుకోవడానికి ఉద్దేశించినది. దీంట్లో 12 పాఠాలున్నాయి. ఒక్కో గుణింతానికి చెందిన పదాలు, వాక్యాలు నేర్పడానికి వీలుగా గుణింతానికి ఒకటి చొప్పున పాఠాలను పొందుపరిచారు. వీటిని ఆగష్టు మాసం నుండి ఫిబ్రవరి మాసాంతం వరకు బోధించాలి. ఒక్కో పాఠానికి సగటున 8 పీరియళ్ళు అవసరం కావచ్చు.
- మొదటి పీరియళ్ళో బొమ్మ గురించి మాట్లాడించడం. గేయాన్ని అభినయంతో పాడించడం నేర్పాలి. గేయాన్ని చార్టుపై రాసి ప్రదర్శించాలి. ప్రొజెక్టర్ ఉంటే దాని ద్వారా చూపించవచ్చు.
- రెండో పీరియళ్ళో గేయంలోని గుణింతానికి చెందిన కీలక పదాలను, కీలక పదంలోని గుణింతాక్షరాలను గుర్తింపచేయాలి. ఇందుకోసం గేయంతోపాటు, కీలక పదం, కీలక పదంలోని అక్షరాలకు చెందిన పదాల కార్డులు (ఫ్లాష్ కార్డులు) వినియోగించాలి. ‘వినడం-మాట్లాడడం’లోని ప్రశ్నల ద్వారా పిల్లల్ని మాట్లాడించాలి. అదనపు ప్రశ్నలు కూడా అడగాలి.
- మూడో, నాల్గో పీరియళ్ళలో చదువడం అభ్యాసాలను నల్లబల్లను ఉపయోగించి నేర్పాలి. ఆ తదుపరి పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను చేయించాలి. ఈ పీరియళ్ళలో తప్పనిసరిగా వర్ణమాల, గుణింతాల చార్టును వినియోగించాలి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

❖ నాలుగు, ఐదు, ఆరో పీరియళ్ళలలో రాయడం అభ్యాసాలు చేయించాలి. వీటిని నేర్పడానికి నల్లబల్లను ఉపయోగించాలి. రెండు గీతల మధ్యలో ఎలా రాయాలో పిల్లలకు నల్లబల్లపై రాసి చూపించాలి. విద్యార్థులను నల్లబల్లపై రాయమనాలి. ఆ తరువాత చుక్కలు కలుపుతూ రాయడం, అభ్యాసాలలో వ్యక్తిగతంగా రాయడం నేర్పాలి.

❖ ఏడు, ఎనిమిది పీరియళ్ళలో సృజనాత్మక అభ్యాసాన్ని చేయించాలి. ఐతే రెండో రోజు నుండి మొదటి ఐదు నిమిషాలు పిల్లలతో మాట్లాడించడం, గేయాన్ని పాడించి అభినయం చేయించిన తరువాతనే అభ్యాసాలను ప్రారంభించాలి.

❖ ఈ పాఠ్యపుస్తకాన్ని ఉపయోగించడం ద్వారా విద్యాసంవత్సరాంతానికి సాధించాల్సిన సామర్థ్యాల జాబితా పాఠ్యపుస్తకంలో (viii) పేజీలో ఉంది. వీటిని పిల్లలు సాధించేలా చూడాలి.

❖ ప్రారంభంలో పిల్లలు వారి మాతృభాషలో మాట్లాడుతారు. ఐతే వాటిని తెలుగు భాషలో ఏమంటారో చెప్పాలి. సాధారణంగా పిల్లలు పదాలతో ప్రారంభించి క్రమంగా వాక్యాలను మాట్లాడడానికి అలవాటుపడతారు. పిల్లలు ఇలా మాట్లాడేటప్పుడు దోషాలను ఎత్తిచూపకూడదు. వారి భాషతో పోల్చి తెలుగులో ఎలా మాట్లాడాలో అర్థం చేయించాలి.

❖ తెలుగు పాఠ్యపుస్తకంతోపాటు తప్పనిసరిగా పిల్లలదగ్గర ఒక నోటు పుస్తకం కూడా ఉండాలి. ప్రతి రోజూ పిల్లలతో పదాలు రాయించాలి. ఉక్తలేఖనం చేయించాలి.

❖ నిత్యజీవితంలో వినియోగించే పదాల ఆధారంగా చదువడం, రాయడంకోసం అభ్యాసాలున్నాయి. తెలిసిన పదాలలోని అక్షరాలతోనే నూతన పదాలను చదివించడం, రాయించడానికి అభ్యాసాలు ఉన్నాయి.

❖ పాఠాలను బోధించేప్పుడు పిల్లలతో వీలైనన్ని పదాలు, వాక్యాలు చెప్పించాలి. వాటిని నల్లబల్లపై రాసి చదివించాలి.

❖ ఉపాధ్యాయులు ప్రణాళికబద్ధంగా బోధించాలి. ప్రతి పాఠానికి కింది విధంగా పాఠ్యప్రణాళిక రాయాలి.

1. పాఠంపేరు, 2. అవసరమైన పీరియళ్ళ సంఖ్య, 3. సాధించాల్సిన సామర్థ్యాలు, 4. పీరియళ్ళ వారీ విభజన

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధన వ్యూహం | సామగ్రి / వివరాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

5. ఉపాధ్యాయుని తయారీ, అదనపు సమాచారసేకరణ, 6. ఉపాధ్యాయుల ప్రతిస్పందనలు

❖ నిరంతర సమగ్ర మూల్యాంకనానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాలు ఉన్నాయి. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలుగా నిర్వహిస్తారు.

❖ మొదటి నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని మౌఖికంగా అనగా వినడం, మాట్లాడడం, వర్ణమాల, సరళ పదాలను చదువడం ఆధారంగా నిర్వహించాలి. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో భాషాసామర్థ్యాలకు చెందిన అభ్యాసాల ఆధారంగా ప్రశ్నలు రూపొందించాలి.

❖ పిల్లలకు తెలుగు భాషపైన పట్టు రావడానికి తప్పనిసరిగా వార్తాపత్రికలు, మేగజైనులు, బాలసాహిత్యం అనగా చిత్ర కథలు, కార్టూన్లు, అభినయ గేయాలు మొదలగువాటిని చదివించాలి. పిల్లలకు చదువడం రాదు అని అనుకోకూడదు. వాటిని మొదట ఉపాధ్యాయులు చదివి వినిపించాలి, అనిపించాలి, ఆ తదుపరి చదువమనాలి.

# వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు,
కో-ఆర్డినేటర్, కన్నాల, మంథని, పెద్దపల్లి జిల్లా.

**ఎల్.ఎం.ప్రసాద్,** తె.ప.,
సి.పి.ఎల్. అంబర్‌పేట్, హైదరాబాద్.

**అవుసల భానుప్రకాశ్,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా., లోనికలాన్,
మునిపల్లి మండలం, సంగారెడ్డి

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పా. చెన్నూరు, మంచిర్యాల.

**ఎస్. విజయభాస్కర్,** టి.పి.,
జి.హెచ్.ఎస్., చాంద్రాయణగుట్ట,
హైదరాబాద్.

**పల్లి మాధవి,** టి.పి.,
భారతీయ విద్యాభవన్, జూబ్లిహిల్స్,
ఆత్మకూరి రామారావు పాఠశాల, హైదరాబాద్.

**ఎస్. జ్యోతి,** టి.పి.,
జి.హెచ్.ఎస్.టి.డి. సింగ్,
బాబానగర్, హైదరాబాద్.

**సముద్రాల శ్రీనివాసాచార్య,** ఎస్.ఎ.,
జి.ప.ఉ.పా., నర్సాపూర్, వెంకటాపూర్ మం.
జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా.

**కటుకోజ్వల మనోహరాచారి,** ఎస్.ఎ.,
జి.ప.ఉ.పా.(బాలికలు), కోరుట్ల, జగిత్యాల జిల్లా.

**సనా ఫాతిమా,** టి.పి.,
యం.ఎస్.క్రియేటివ్ పాఠశాల,
హైదరాబాద్.

**పల్లెర్ల రామమోహనరావు,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా. వేముల,
మూసాపేట, మహబూబ్‌నగర్.

**గాజుల రవీందర్,** స్కూ.అ.,
జి.హెచ్.ఎస్, కార్ఖానగడ్డ, కరీంనగర్

**సంబరాజు రవిప్రకాశ్ రావు,** ఎస్.జి.టి.,
ప్రా.పా., గోవిందాయిపల్లె తాండ,
కద్తాల్, రంగారెడ్డి.

**చక్రవర్తుల శ్రీనివాస్,** టి.పి.,
జడ్.పి.హెచ్.ఎస్., చర్లపల్లి,
వరంగల్ రూరల్.

**కోట సుకన్య,** ఎస్.జి.టి.,
జి.పి.ఎస్, జవహర్‌నగర్,
ముషీరాబాద్, హైదరాబాద్.

**వురిమళ్ల సునంద,** స్కూ.అ.,
కె.వి.ఎమ్.జడ్.పి.ఎస్.ఎస్., ఆళ్ళపాడు,
బోనకల్, ఖమ్మం.

**కె. ఉపేందర్ రావు,** ఎస్.జి.టి.,
యం.పి.పి.ఎస్., పీర్యాతాండ,
తుర్కపల్లి, యాదాద్రి భువనగిరి.

**కె.కె.వేంకటశర్మ,** టి.పి.,
జి.హెచ్.ఎస్., మొఘల్‌పుర నెం-1,
హైదరాబాద్.

**ఎ. శైలజా రాణి,** ఎస్.ఎ.,
ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాదు.

---

**డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.

SCERT TELANGANA

# రెండవ తరగతి పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసనాఫలితాలు

## I. విని అర్థం చేసుకోవడం, స్వేచ్ఛగా మాట్లాడడం

- తమ పరిసరాల గురించి, నిత్య వ్యవహారాలకు సంబంధించిన సూచనలు, ప్రశ్నలు విని అర్థం చేసుకోగలగాలి.
- పరిచిత అంశాలకు చెందిన అభినయ గేయాలు విని అర్థం చేసుకోగలగాలి.
- తెలిసిన వాటి గురించి తప్పుల్లేకుండా రెండు మూడు వాక్యాలు చెప్పగలగాలి.
- పల్లె, సంత, ఇల్లు, ఆటలు మొదలగు వాటి గురించి మాట్లాడగలగాలి.
- గుణింతాక్షరాల మధ్య ధ్వని భేదాన్ని గుర్తించగలగాలి.
- వర్ణమాల, గుణింతాక్షరాలను, వీటితో ఏర్పడే పదాలను, వాక్యాలను స్పష్టంగా ఉచ్చరించగలగాలి.

## II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం

- వర్ణమాల, గుణింతాక్షరాలను విడిగాను, పదాలలోను గుర్తించాలి. స్పష్టోచ్చారణతో చదువగలగాలి.
- సరళ, గుణింత పదాలను ధారాళంగా చదువగలగాలి.
- సరళ, గుణింత పదాలతో కూడిన సరళమైన వాక్యాలను చదువగలగాలి, అర్థంచేసుకోగలగాలి.

## III. రాయడం.

- వర్ణమాల, గుణింతాక్షరాలను అందంగా / సౌష్టవంగా రాయగలగాలి.
- పదాలు, వాక్యాలను చూసి అందంగా రాయగలగాలి.
- సరళ, గుణింత పదాలను తప్పులు లేకుండా అందంగా రాయగలగాలి.

## IV. సృజనాత్మకత.

- పరిచిత బొమ్మలను గీసి, వాటికి రంగులు వేయగలగాలి.
- పరిచిత అభినయ గేయాలకు అభినయం చేయగలగాలి.
- బొమ్మల ఆధారంగా సంభాషణ / కథలు చెప్పగలగాలి.
- ఇచ్చిన అంశం ఆధారంగా అనగా పరిచితమైన సన్నివేశానికి అభినయం చేయగలగాలి.
- అట్టముక్కలు, పుల్లలు మొదలగు వాటితో నమూనాలు తయారుచేయగలగాలి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# విషయ సూచిక


| క్ర. సం. | పాఠం పేరు | నేర్చుకోవాల్సినవి | పీరియడ్లు | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| I. | **పాడండి**<br>1) భరతమాత<br>2) చల్‌చల్ గుర్రం<br>3) ఎందుకురా?<br>4) ఏది మేలు? | వినడం,అర్థం చేసుకోవడం, పాడడం, అభినయించడం, మాట్లాడడం | 10 | జూన్ | 2<br>3<br>4<br>5 |
| II. | **మాట్లాడండి**<br>1) పల్లె<br>2) సంత<br>3) ఇల్లు<br>4) ఆటస్థలం | ఇంటిలో వారి గురించి, సంత గురించి, ఆటల గురించి, పల్లె గురించి మాట్లాడగలగడం | 10 | జూన్ | 6<br>8<br>10<br>12 |
| III. | **చదువండి - రాయండి**<br>1) వర్ణమాల<br>2) సరళ పదాలు<br>3) గుణింతాల పరిచయం | వర్ణమాల, సరళ పదాల పునశ్చరణ, గుణింతాల పరిచయం | 20 | జూలై | 14<br>16<br>18 |
| IV. | **పాఠాలు** | | | | |
| | 1) వాన ( ా ) | గుణింత పదాలు, వాక్యాలను చదువడం, రాయడం. | 8 | ఆగష్టు | 21 |
| | 2) మిరపకాయ ( ి ) | | 8 | ఆగష్టు | 25 |
| | 3) చీమ ( ీ ) | | 8 | సెప్టెంబర్ | 30 |
| | 4) కుండ ( ు ) | | 8 | సెప్టెంబర్ | 34 |
| | 5) పూలు ( ూ ) | | 8 | అక్టోబర్ | 38 |
| | 6) గృహం ( ృ ) | | 8 | నవంబర్ | 42 |
| | 7) నెమలి ( ె ) | | 8 | నవంబర్ | 46 |
| | 8) జేజే ( ే ) | | 8 | డిసెంబర్ | 50 |
| | 9) రైతు ( ై ) | | 8 | డిసెంబర్ | 54 |
| | 10) గొడుగు ( ొ ) | | 8 | జనవరి | 58 |
| | 11) కోతి ( ో ) | | 8 | ఫిబ్రవరి | 62 |
| | 12) గౌను ( ౌ ) | | 8 | ఫిబ్రవరి | 66 |


SCERT TELANGANA

# I. పాడండి

## 1) భరతమాత

మిలమిల మెరుపులు మెరిపిద్దాం
మువ్వన్నెల జెండను ఎగరేద్దాం

గలగల గళములు వినిపిద్దాం
దేశం కీర్తిని చాటిద్దాం

గణగణ గంటలు మోగిద్దాం
బంగరు తల్లికి మాలలు వేద్దాం

జనగణమనను పాడేద్దాం
భారత మాతకు హారతులిద్దాం



**మాట్లాడండి :-**

1) చిత్రంలోని పిల్లలు ఏమి చేస్తున్నారు?

2) ఈ పాట ద్వారా మీరు ఏమి తెలుసుకున్నారు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 2) చల్‌చల్ గుర్రం

చల్ చల్ గుర్రం – చలాకి గుర్రం
కర్రతో చేసిన – గజ్జెల గుర్రం
మువ్వలు పట్టీ మెడలో వేసి
రంగుల హంగులు సింగారించి
వీపుకు జీను సాపుగవేసి
వదిలేస్తే సరి పరుగిడు గుర్రం
కళ్ళెం చేత్తో గట్టిగ బట్టి
గుర్రంమీద కూర్చొని ఉండి
చల్‌చల్‌మంటూ సవారి చేస్తే
పరుగులుతీయును గంతులు వేయును
చల్‌చల్ గుర్రం – చలాకి గుర్రం



SCERT TELANGANA

మాట్లాడండి :–

1) చిత్రంలోని పిల్లలు ఏమి చేస్తున్నారు?
2) మీరు వేటితో ఆడుకుంటారు?
3) ఆడుకుంటూ పాడే పాటలేవి?

# 3) ఎందుకురా?

ఎండలు కాసేదెందుకురా?
మబ్బులు పట్టేటందుకురా
మబ్బులు పట్టేదెందుకురా?
వానలు కురిసేటందుకురా
వానలు కురిసేదెందుకురా?
చెరువులు నిండేటందుకురా
చెరువులు నిండేదెందుకురా?
పంటలు పండేటందుకురా
పంటలు పండేదెందుకురా?
ప్రజలు బతికేటందుకురా
ప్రజలు బతికేదెందుకురా?
మంచిని పెంచేటందుకురా



SCERT TELANGANA

**మాట్లాడండి :-**

1) వానలు ఎందుకు కురువాలి?
2) ఏయే కాలాలు ఉన్నవి?
3) పంటలు ఎవరు పండిస్తారు?

# 4) ఏది మేలు?

గడపలన్నిటిలోన ఏ గడపమేలు
మాలక్ష్మి నివసించు మా గడపమేలు
అరుగులన్నింటిలోన ఏ అరుగుమేలు
ఇరుగు పొరుగులు జేరు మా అరుగుమేలు
వీథులన్నింటిలోన ఏ వీథిమేలు
చెట్లు పిట్టల నెలవు మా వీథి మేలు
ఊరులన్నింటిలోన ఏ ఊరు మేలు
పాడి పంటలు ఉన్న మా ఊరు మేలు



**మాట్లాడండి :-**

1) మీ ఊరి గురించి చెప్పండి.
2) మీ ఇల్లు ఎక్కడ ఉన్నది?
3) మీ వీథి ఎలా ఉంటుంది?

SCERT TELANGANA





# II. మాట్లాడండి

## 1) పల్లె



1) చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?
2) వారు ఎక్కడ ఉన్నారు? ఏమి చేస్తున్నారు?
3) వారు ఏమి మాట్లాడుతుండవచ్చు?
4) మీకు తెలిసిన పల్లె గురించి చెప్పండి.

SCERT TELANGANA



SCERT TELANGANA

# 2) సంత



1) చిత్రంలో ఏమేమి కనిపిస్తున్నవి?
2) చిత్రంలోనివారు ఏమి చేస్తున్నారు?
3) మీ ఊరిలో ఇలాంటివి ఉన్నవా?
4) మీ ఊరి సంతలో ఏమేమి ఉంటవి?



SCERT TELANGANA

# 3) ఇల్లు



1) చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?
2) వారు ఏం చేస్తున్నారు?
3) మీ ఇంట్లో ఎవరెవరు ఉంటారు?
4) మీ ఇంట్లో ఎవరెవరు ఏమేమి చేస్తారు?

SCERT TELANGANA



SCERT TELANGANA

# 4) ఆటస్థలం



1) పిల్లలు ఎక్కడ ఆడుకుంటున్నారు?
2) మీరు ఎక్కడ ఆడుకుంటారు?
3) మీరు ఏమేమి ఆటలు ఆడతారు?
4) మీరు చూసిన పార్కు గురించి చెప్పండి.

SCERT TELANGANA



SCERT TELANGANA

# III. చదువండి - రాయండి

## 1. వర్ణమాల

అ) కింది వర్ణమాలను చూడండి. అక్షరాలను చదువండి.

**అచ్చులు**

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ
ఎ ఏ ఐ ఒ ఓ ఔ ం ఁ ః

**హల్లులు**

క ఖ గ ఘ ఙ
చ ౘ ఛ జ ౙ ఝ ఞ
ట ఠ డ ఢ ణ
త థ ద ధ న
ప ఫ బ భ మ
య ర ల వ శ ష స హ ళ క్ష ఱ

SCERT TELANGANA



ఆ) కింది ఖాళీలలో సరైన అక్షరాలను రాయండి.

అ ____ ____ ఈ ____ ____ ఎ ____ ____

ఒ ____ ____ ం ఁ ః

క ____ ____ ఘ ఙ

చ ౘ ____ జ ౙ ____ ఞ

ట ____ ____ ____ ణ

త ____ ____ ____ న

ప ____ ____ ____ ____

య ____ ____ ____ శ ష ____ హ ళ క్ష ఱ

ఇ) కింది అక్షరాలను చదవండి. వాటి ముందు, తరువాత అక్షరాలను రాయండి.

1) ____ ఖ ____    2) ____ ష ____

3) ____ ఈ ____    4) ____ ఏ ____

5) ____ భ ____    6) ____ ర ____

SCERT TELANGANA





# 2. సరళ పదాలు

అ) కింది బొమ్మల పేర్లు చదువండి. వాటి అక్షరాలను వర్ణమాలలో చూపండి.

| | | | | |
|---|---|---|---|---|
|  |  |  |  |  |
| అరక | ఆట | ఉంగరం | ఊయల | చదరంగం |
|  |  |  |  |  |
| కమలం | సవరం | జడ | ఎలుక | ఏనుగు |
| 5 |  |  |  |  |
| ఐదు | ఒంటె | ఓడ | ఔషధం | ఘటం |
|  |  |  |  |  |
| కంఠం | శంఖం | శనగ | భజన | మేఘం |
|  |  |  |  | అ |
| ఢంక | ఫలం | హంస | తాళం | అక్షరం |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

**ఆ) కింది పదాలను చదువండి. వీటిలో ఏ అక్షరం ఎక్కువసార్లు వచ్చిందో చెప్పండి.**

ఈత ఔర ఊడ అలక

ఏడవ ఆలయం ఏలయనగ ఊరవతల

కమలపలక నందనవనం జలజజడ మకరందం

గబగబనడవడం కలకలఉడకడం

కరకరనమలడం వంటవండడం

**ఇ) కింది బొమ్మల పేర్లు రాయండి.**
















SCERT TELANGANA

# 3. గుణింతాల పరిచయం

అ) కింది అక్షరాలను చదువండి. వాటి కింది గుర్తులను ఎలా పలుకాలో తెలుసుకొండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ |
| ✓ | ◌ా | ◌ి | ◌ీ | ◌ు | ◌ూ | ◌ృ |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ం |
| ◌ె | ◌ే | ◌ై | ◌ొ | ◌ో | ◌ౌ | ◌ం |

ఆ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. గులాబి రంగులోని అక్షరాన్ని పలుకండి.

| | | | |
|---|---|---|---|
|  | వాన | వా | ◌ా |
|  | మిరప | మి | ◌ి |
|  | చీమ | చీ | ◌ీ |
|  | కుండ | కు | ◌ు |

SCERT TELANGANA

| | | | |
|---|---|---|---|
|  | పూలు | పూ | ూ |
|  | గృహం | గృ | ృ |
|  | నెమలి | నె | ె |
|  | మేక | మే | ే |
|  | రైతు | రై | ై |
|  | గొడుగు | గొ | ొ |
|  | కోతి | కో | ో |
|  | గౌను | గౌ | ౌ |

SCERT TELANGANA

## ఇ) కింది పట్టికలోని పదాలను చదువండి. గులాబి రంగు అక్షరంలోని గుణింతాల గుర్తును రాయండి.

1) మామ, జాడ, కాయ, రామ (______)

2) బడి, అరటి, పది, చలి (______)

3) మీసం, దీపం, బీర, చీర (______)

4) కుండ, మునగ, దుంప, కలువ (______)

5) పూజ, కూర, మూత, శూలం (______)

6) గృహం, మృగం, కృప, తృణం (______)

7) గెల, వెలగ, నెల, మెడ (______)

8) చేమ, మేక, దేవత, కేక (______)

9) కైక, మైలు, రైతు, పైకం (______)

10) కొంగ, దొండ, మొసలి, నొసలు (______)

11) గోడ, రోషం, తోరణం, పోక (______)

12) గౌను, రౌతు, కౌముది, జౌళి (______)

## ఈ) కింది పట్టికలోని గుణింతపు గుర్తులను చూడండి. ఒక్కొక్క గుణింతానికి ఒక పదం రాయండి.

| ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ |
|---|---|---|---|---|---|
| ా | ి | ీ | ు | ూ | ృ |
| | | | | | |

| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ |
|---|---|---|---|---|---|
| ె | ే | ై | ొ | ో | ౌ |
| | | | | | |

SCERT TELANGANA



# 1. వాన (ా)

మిల మిల మెరుపుల వాన
ఫెళ ఫెళ ఉరుముల వాన
టప టప చినుకుల వాన
చిటపట కురిసిన వాన
పిల్లలు తడిసిన వాన
పడవలు విడిచిన వాన



SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

అ) పై బొమ్మలో ఏమేమి కనబడుతున్నాయి?

ఆ) వాన పడుతుంటే మీకేమి చేయాలనిపిస్తుంది?

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



## చదువండి

**అ) గేయంలో కింది వాక్యాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటికి '◯' చుట్టండి.**

1) మిల మిల మెరుపుల వాన

2) చిటపట కురిసిన వాన

3) పడవలు విడిచిన వాన

**ఆ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలకు మధ్య తేడాను చెప్పండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| వన | – | వాన | కలం | – | కాలం |
| జమ | – | జామ | వరం | – | వారం |

**ఇ) పైనున్న, కింది గళ్ళలోని అక్షరాలను తేడాతో చదువండి. వాటితో ఏర్పడే పదాలను చెప్పండి.**

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ |
| ా | కా | గా | చా | జా | టా | డా | తా | దా | నా | పా | బా |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష |
| మా | యా | రా | లా | వా | శా | షా | సా | హా | ళా | క్షా |

**ఈ) కింది పదాలను చదువండి. ' ా ' ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| పాప | పాట | జాడ | పార | వాడ |
| కాడ | మాను | చాప | పాక | బాసర |
| గాలం | శాతం | రాగం | తాళం | దారం |
| జాతర | భావం | పాదం | వారం | సాగరం |
| ఆహారం | ఆషాఢం | లాగడం | ఆయాసం | పాఠశాల |
| ఆకాశం | వంకాయ | మందారం | పాపమాట | టపాకాయ |





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

## ఉ) కింది బొమ్మలను పదాలతో జతపరచండి.



పాప



ఆకాశం



జామకాయ



చందమామ



హారం



## రాయండి

అ) పై గళ్ళలోని అక్షరాలను చదువండి. వాటికి ' ా ' చేర్చి కింది గళ్ళలో రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ా | | | | | | | | | | | |

| మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | |

SCERT TELANGANA





ఆ) కింది బొమ్మలకు పేర్లు రాయండి.

    

________ ________ ________ ________ ________

ఇ) కింది అక్షరాలకు ' ా ' చేర్చండి. వాటిని రాయండి. వీటితో ఏర్పడే పదాలు రాయండి.

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| త | ప | ర | బ | శ | గ | వ | మ | | | | | | | |

________ ________ ________ ________

________ ________ ________ ________

ఈ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలను రాయండి.

| | | | |
|---|---|---|---|
| పా | ట | మా | ల |
| ప | త | తా | ర |
| లం | కా | డ | వా |
| గా | య | జా | న |

________ ________ ________ ________

________ ________ ________ ________

________ ________ ________ ________



## సృజనాత్మకత

అ) పాఠంలోని గేయాన్ని అభినయిస్తూ పాడండి.



SCERT TELANGANA

# 2. మిరపకాయ ( ి )



మిరపకాయ మిరపకాయ పచ్చగుంటది
కొరికిచూడగానె నోరు చుర్రుమంటది
మిరపకాయ మిరపకాయ పచ్చగుంటది
పచ్చడిలో వేసుకుంటె కమ్మగుంటది
మిరపకాయ మిరపకాయ పచ్చగుంటది
మిరపకాయ బజ్జితింటె రుచిగ ఉంటది

SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

అ) మిరపకాయ ఎలా ఉంటుంది? దీనితో ఏం చేస్తారు?

ఆ) మీరు ఎప్పుడైన బజ్జీలు తిన్నారా? మీకు ఏమేమి బజ్జీలు తెలుసో చెప్పండి.



## చదువండి

అ) గేయంలో కింది వాక్యాలు, పదాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1) మిరపకాయ మిరపకాయ పచ్చగుంటది

2) మిరపకాయ బజ్జితింటె రుచిగ ఉంటది

3) కొరికి, పచ్చడి, తింటె, రుచి

ఆ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల మధ్య తేడాను చెప్పండి.

<u>ప</u>లక – <u>పి</u>లక

ఇ) పైనున్న, కింది గళ్ళలోని అక్షరాలను తేడాతో చదువండి. వాటితో ఏర్పడే పదాలను చెప్పండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ి | కి | గి | చి | జి | టి | డి | తి | ది | ని | పి | బి |

| మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మి | యి | రి | లి | వి | శి | షి | సి | హి | ళి | క్షి |

ఈ) కింది పదాలను చదువండి. ' ి ' ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఆది | నది | ఏది | ఇది | గది |
| రాగి | చలి | బడి | పది | విధి |
| ఋషి | రాఖి | బావి | గాలి | గింజ |
| నిజం | సంచి | ఆకలి | అరటి | నాగలి |
| ఒకటి | జాబిలి | మిఠాయి | శిఖరం | సింహం |
| దివిటి | గాడిద | పింఛం | ఎనిమిది | జనవరి |
| దీపావళి | పిడికిలి | విమానం | ఆదివారం | శనివారం |





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

## ఉ) కింది బొమ్మలను పదాలతో జతపరచండి.



కాకి



బడి



తాళి



జింక





గుడి



## రాయండి

అ) పై గళ్ళలోని అక్షరాలను చదువండి. వాటికి ‘ ై ’ చేర్చి కింది గళ్ళలో రాయండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ె | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ |
| ౖ | | | | | | | | | | | |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష |
| | | | | | | | | | | |


SCERT TELANGANA






ఆ) కింది బొమ్మలకు పేర్లు రాయండి.

   1 

________ ________ ________ ________ ________

ఇ) కింది పదాలను చదువండి. ఆ పదాలలోని గీతగీసిన అక్షరానికి ‘ ి ’ (గుడి) పెట్టి రాయండి.

ఉదా : కంక – కంకి

| | | | | | |
|---|---|---|---|---|---|
| కాక | ________ | తల | ________ | గరగర | ________ |
| దశ | ________ | చేయ | ________ | బండ | ________ |
| నంద | ________ | రంగు | ________ | పడక | ________ |
| వడ | ________ | బలం | ________ | శరం | ________ |

ఈ) సూచనల ఆధారంగా చివర ‘ ది ’ అక్షరం వచ్చే పదాలను రాయండి.

1) తొమ్మిది కాదు ________ ది

2) ఇది కాదు ________ ది

3) మొదట ________ ది

4) ప్రశ్నించండి ________ ది

5) పారేది ________ ది

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఉ) గళ్ళలోని అక్షరాలతో పదాలను రాయండి.

| | | | |
|---|---|---|---|
| నా | గ | లి | న |
| ఎ | ని | మి | ది |
| డ | జ | ర | మ |
| మ | ం | ప | స |

ఉదా: మది ______ ______

______ ______

______ ______

______ ______



## సృజనాత్మకత

అ) బొమ్మను చూసి జంతువులు ఏం మాట్లాడుకుంటున్నాయో చెప్పండి.



SCERT TELANGANA

# 3. చీమ ( ీ )

చీమలండి చీమలు
చిట్టి చిట్టి చీమలు
రంగు రంగు చీమలు
కలిసి నడిచే చీమలు
పుట్టలు పెట్టే చీమలు
చిటుకున కుట్టే చీమలు



SCERT TELANGANA



## వినండి – మాట్లాడండి

అ) గేయాన్ని రాగంతో పాడండి.

ఆ) మీరు ఏయే చీమలను చూశారు? ఎక్కడ చూశారు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



## చదువండి

అ) గేయంలో కింది వాక్యాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించి వాటి కింద గీత గీయండి.

1) చిట్టి చిట్టి చీమలు
2) కలిసి నడిచే చీమలు
3) చీమలండి చీమలు
4) చిటుకున కుట్టే చీమలు

ఆ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలకు తేడా గుర్తించండి. చెప్పండి.

<u>చి</u>ంత - <u>చీ</u>మ

